
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 13 నవంబర్ 2025 పేజీలు : 04


# దేవుడు అవకాశమిస్తే మీ కోరిక తీరుస్తా: కేతిరెడ్డి

- తెదేపా నాయకుల ప్రచారంపై పెద్దారెడ్డి స్పందన
- ప్రాణహాని ఉందన్న పోలీసులతో కేతిరెడ్డి వాగ్వాదం




పెద్దారెడ్డిని ఇంటివద్దనే అడ్డుకున్న పోలీసులు, అడ్డుకోవడానికి పోలీసులను వివరణ రాసివ్వమంటున్న పెద్దారెడ్డి

**తాడిపత్రి, నవంబరు12, ప్రభాతవార్త**

తాను అధికారంలోకి వస్తే ఫ్యాక్షన్ చేస్తానని తెదేపా కౌన్సిలర్లు, నాయకులు ప్రచారం చేస్తున్నారని, దేవుడు అవకాశమిస్తే వారి కోరిక నెరవేరుస్తానని, అందుకు సమయం సందర్భం వస్తుందని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా యాడికిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి తాడిపత్రి నుంచి వెళుతున్న తనను ప్రాణహాని ఉందంటూ పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తనకు ఎవరి వల్ల, ఎలా ప్రాణహాని ఉందో లిఖిత పూర్వకంగా రాసివ్వాలంటూ ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఉద్యోగం చేయడం లేదని, గుమస్తా గిరి చేస్తున్నారంటూ ఆయన మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా నాయకులు, కౌన్సిలర్లు కొందరు తనను పంచలు ఊడదీసి కొడతామంటూ వ్యాఖ్యానిస్తున్నారని, ఆ పనేదో చేస్తే నేనూ చూస్తాననివ్యాఖ్యానించారు. ప్రభుత్వ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ప్రజా ఉద్యమానికి తాను అనుమతి కోరూతూ పోలీసులకు లేఖ రాశానని, తాడిపత్రిలో కాకుండా నియోజకవర్గంలో వేరొకచోట కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని పోలీసులు సూచిస్తే తాను యాడికిలో నిర్వహింప తలపెట్టానని ఆయన అన్నారు. అందుకు అనుమతించిన పోలీసులు తీరా అక్కడికి బయలు దేరే సమయంలో శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని పోలీసులే అడ్డుకోవడం ఏంటని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులకు ఇక్కడి పోలీసులు తప్పుడు సమాచారమిస్తూ వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని, తానేదో యాడికికి వెళితే ఉపద్రవం ముంచుకొస్తుందనేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. సాధారణ పరిస్థితుల్లో ఏదైనా హఠాత్తుగా సమాచారమొస్తే తెలియజేయడం తమ బాధ్యతని సీఐ ఆరోహణరావు, శివగంగాధర్‌రెడ్డిలు పెద్దారెడ్డికి నచ్చచెప్పాలని చూడగా ఆ విషయాన్ని తనకు లిఖిత పూర్వకంగా రాసివ్వాలంటూ పెద్దారెడ్డి పట్టు పట్టారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిన్నరగా పోలీసులు తనను అడ్డుకుంటూనే ఉన్నారని, ఎంత వరకు ఓపిక ఉంటుందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇవన్నీ అధికారులకు వచ్చిన ఆలోచనలు కాదని, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డిలకు వచ్చిన ఆలోచనలే అని ఆయన ఆరోపించారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే పోలీసులే లేరని, వ్యవస్థలను శాసించేలా జేసీ కుటుంబం వ్యవహరిస్తుంటే పోలీసు ఉన్నతాధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాడిపత్రిలో ప్రత్యేక పోలీసు వ్యవస్థ నడుస్తుండటం చూస్తుంటే ఈ ప్రాంతాన్ని ఓ దీవిగా పరిగణించాలా అనే అనుమానం తలెత్తుతోందని కేతిరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలోని తెదేపా సామాజిక వర్గ కార్యకర్తలు కూడా అన్యాయానికి గురవుతున్నారని, పోలీసు అధికారులను నిందించినా పట్టించుకోవడం లేదంటే స్థానిక పోలీసులు ఎలా పనిచేస్తారని ఆయన అన్నారు. ఇక్కడి పోలీసు అధికారుల ఫోన్ కాల్ లిస్ట్ తీస్తే అంతర్గతంగా ఏమి జరుగుతోందో ఉన్నతాధికారులకు తెలుస్తుందని, ఓర్పు అనేది ఓ స్థాయి వరకు మాత్రమే ఉంటుందని పెద్దారెడ్డి పేర్కొన్నారు.

# పేదల ఇంటికల సాకారం చేసిన కూటమి ప్రభుత్వం..!

- అతి త్వరలో మోడల్ చేనేత క్లస్టర్‌గా ధర్మవరం : మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి...!



నూతన గృహ నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంబిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, నవంబరు 12 (ప్రభాతవార్త):**

పేదల గృహ కలలను సాకారం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మరో నిదర్శనంగా బుధవారం పట్టణంలోని సీఎన్బీ పం క్షన్హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధానమంత్రి అవాస్ యోజన(పీఎం ఐవై) కింద నిర్మించబడుతున్న బీఎల్సీ గృహాలకు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ భూమిపూజచేశారు. బుధవారం నూతన గృహాలకుమంత్రితో పాటు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి భూమిపూజచేసి పనులను ప్రారంబించి అనంతరం లబ్దిదారులకు గృహపత్రాలను అం దజేశారు. ఈ సందర్భంగా మంత్రిసత్యకుమార్యాదవ్ మాట్లాడుతూ ప్రధానమం త్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఒక పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉం డకూడదనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభమైందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా నాలుగుకోట్ల ఇళ్లను పూర్తిచేశారన్నారు. రెండోవిడతలో మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించాలన్న సంకల్పంతో కేంద్రప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పట్టణంలో పీవేంఏవై కింద 945 గృహాలకు భూమిపూజ చేయగా 19 మంది లబ్దిదారులకు ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారన్నారు. ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వం రూ.1.50లక్ష, రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష అందిస్తోందన్నారు. అదనంగా బీసీ, ఎస్సీలబ్దిదారులకు రూ.50వేలు ఎస్టీలకు రూ.75వేలు అదనంగా ఆర్థికసాయం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందన్నారు. 20142019 వరకు కేంద్రప్రభుత్వం దాదాపు 11లక్షల ఇళ్లకు మంజూరు చేసిందన్నారు. అందులో 3.5 లక్షల ఇళ్ల పూర్తేచేస్ లబ్దిదారులకు అందజేయగా మిగతా ఇళ్లను వైసీపీ ప్రభుత్వం ఒక్కంటిని పూర్తి చేయకుండా పునాదులకే ఆపేసిం దన్నారు. కొన్నింటికి కేవలం రంగులు వేసి పేదలను మోసం చేసిందన్నారు. అం తేకాకుండా దేశంలో ఎక్కడాలేనివిధంగా ఆంధ్రప్రదేశకు 21.50లక్షల ఇళ్లను కేంద్రం. ఖికేటాయిస్తే అప్పటి సీఎం జగన్ మాకు ఇళ్ల అవసరంలేదని రెండు లక్షల ఇళ్లను తిరస్కరించారన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పేదల జీవితాల్లో వెలుగు నింపిందన్నారు. అదేవిధంగా చేనేత రంగానికి రూ.40కోట్లతో చేనేతక్లస్టర్ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గతంలో దీనికి తగిన స్థలం లేక ఆలస్యమైందన్నారు. కానీ పట్టణంలో ఈ క్లస్టర్ ఏర్పాటుచేస్తే 22వేలమ దికి ఉపాది కలుగుతుందన్నారు. ఇందుకోసం మార్కెట్యార్డ్ స్థలాన్ని వినియోగించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడును కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ఈ ప్రాజెక్టుపై సమీక్షిస్తు ఈక్లస్టర్ ఒక మోడల్ గా ఉండాలని, డిజైన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ట్రైనింగ్, మార్కెటింగ్ సదుపాయాలు అన్ని బాగా ఉండేలా చూడాలని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలోమ ఎన్సిపల్ కమిషనర్ సాయికృష్ణ,తహసీల్దార్ సురేశ్ బాబు, వీఆర్వో రవి, హౌసింగ్ ఈఈ లక్ష్మీనారాయణమ్మ, డీఈ వెంకటేశులు, ఏఈ చిరంజీవి, హౌసింగ్ సిబ్బంది చంద్ర,కూటమి నాయకులు కమతంకాటమయ్య, పరిశేసుధాకర్, హరీష్ బాబు,రాళ్లపల్లిషరీఫ్, మాధవరెడ్డి, డోల రాజారెడ్డి,జింకాచంద్ర,సాకే ఓబుళేశు,గుండాపుల్లయ్య, పోతుకుంటరాజు, జింకా రామాంజనేయులు, పూలకుంట్ల మహేష్, రాజ్ కుమార్ నాయుడు, మాబు సాబ్, రావులచెరువు కులాయప్ప, చిలకల ఫక్రుద్దీన్, హేమ రాజు, వెంకటనారాయణ, మేకల లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ఎదిగిపోయావయ్యా..!

- శిష్యుడైన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో గురువు గంగాధర శాస్త్రి
- గురువు కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న ఆర్థిక మంత్రి

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త**

ఎంత ఎదిగిపోయావయ్యా..రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం నీ ఎదుగుదల మా అందరినీ గర్వపడేలా చేస్తోంది అంటూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆయన గురువు గంగాధర శాస్త్రి కొనియాడారు. సత్యసాయిబాబా శత జయంతి ఏర్పాట్లను పరిశీలించడానికిగాను పుట్టపర్తికి వెళ్లిన సందర్భంగా చిననాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువు గంగాధర శాస్త్రి పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోనే ఉంటున్నారని తెలుసుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం రాత్రి అక్కడికి వెళ్లి ఆయన్ను మర్యాద పూర్వకంగా కలుసుకొని కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసు కున్నారు. సమాన్య ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ అయిన తనను గుర్తుపెట్టుకొని కలవడానికి వచ్చిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను చూసిన గంగాధర శాస్త్రి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఏం నాయనా బాగున్నావా..ఆర్థికవేత్తగా నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది అంటూ ఆప్యాయంగా కౌగిలించుకోగా మంత్రి పయ్యావుల కేశవ్ సైతం భావోద్వేగానికి గురయ్యారు. అంతా మీ ఆశీర్వాదం గురువుగారు మీరు నేర్పిన పాఠాలు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయని కొద్దిసేపు అనేక అంశాలపై వారు మాట్లాడుకున్నారు.



గురువు గంగాధర శాస్త్రితో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

# పార్టీ ఇచ్చిన పదవులకు న్యాయం చేయాలి

- టీడీపీ కొత్త కమిటీల ప్రమాణ స్వీకారం



ప్రసంగిస్తున్న డాక్టర్ సురేంద్ర

**హిందూపురం టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం మిమ్మల్ని గుర్తించి పార్టీ పదవులకు ఎంపిక చేసినందున పార్టీ అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తూ తమ పదవులకు న్యాయం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు గ్రామ, వార్డు నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా పనిచేయాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు. పార్టీ మరల ఈరోజు ఏపీలో అధికారంలోకి వచ్చిందంటే దానికి కార్యకర్తల బలమే కారణమని పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కూడా చెప్పారని వారు గుర్తు చేశారు. అన్ని రంగాల్లో హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని వివరించారు. అనంతరం పార్టీ పదవుల ప్రమాణ స్వీకారం చేస్తూ వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, డైరెక్టర్లు ఆనంద్, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్ చింటూ, లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం మండలాల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్ద సంఖ్యలో హాజరైన టిడిపి శ్రేణులు

# రాజకీయాలకతీతంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్నాం

- ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం : మంత్రి సవిత



గృహతాళం నమూనాను అందిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి తదితరులు



నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), నవంబరు 12, ప్రభాతవార్త**

రాజకీయాలకతీతంగా, కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వం బాధ్యతని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మందికి ఇళ్లను నిర్మించి ఇంటి తాళాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాలో శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నేడు పుట్టపర్తి నియోజకవర్గం పెదపల్లి గ్రామంలో పీఎం ఏవై (యు) 2.0 ద్వారా ఇళ్ళు మంజూరు అయిన లబ్దిదారుల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇంటి పత్రాలను, తాళాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలు పాల్గొన్నారు. 2024 25 అర్హులైన లబ్దిదారుల ఇండ్లకు భూమి పూజ కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా మరో హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా పింఛన్ల పండగ చేశామని, దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్లు ఇచ్చామని, . ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఇసుక ఎక్సైజ్ పాలసీ కూడా తీసుకువచ్చామన్నారు. ఉపాధి హామీ ద్వారా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాం. పాట్ హోల్ ద్వారా రోడ్లపై గుంతలు పూడ్చి వేసాం. జాతీయ రహదారుల పనులు ఇరిగేషన్ పనులు మొదలయ్యాయి. ఈ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు, పరిశ్రమలు తెచ్చింది, కియా పరిశ్రమ తెచ్చి ఉపాధి కల్పించింది చంద్రబాబు నాయుడు. నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల పండుగ జరిగింది.. ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఉండాలని, ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. 2014 19లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన వ్యక్తిగత, టిడ్కో ఇళ్లను గతంలో గాలికి వదిలేశారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశాల పండుగ జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎస్సీలకు ఎస్టీలకు రూ 75వేల, బీసీలకు రూ.50వేలు అదనంగా ఇచ్చి ఇల్లు పూర్తి చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉన్నతమైన విద్య, అన్ని సౌకర్యాలు కల్పించాలని మంచి సంకల్పంతో 17 మెడికల్ కాలేజీ లను అభివృద్ధి చేయడం జరుగుతోంది. దీనిపై కొంతమంది అనవసరంగా రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పథకాలకు నిధులు తేవడంలో, పనులను అమలు చేయడానికి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ అందరికీ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలోని వారందరూ ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో జీవితంలో ఇంకా మంచిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కొత్తగా ఇండ్లు పూర్తి చేసుకున్న 8086 మందికి లబ్ధిదారులకు ఆయా నియోజకవర్గాలలో గృహప్రవేశాలు ఇంటి తాళాలు అందజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. అదేవిధంగా అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిఎంఏవై అర్బన్ 2.0లో భాగంగా రూ.2.50 లక్షలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకను అర్హులైన లబ్దిదారులు ఎవరైనా ఉంటే పి ఎం ఏ వై గ్రామీణ ఆవాస్ ప్లస్ 2024 యాప్ నందు దరఖాస్ చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకొని ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. అర్హులైన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఆ దిశగా అధికారులు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి కె.వెంకటనారాయణ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ స్పీడ్‌తో శరవేగంగా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లు



అధికార యంత్రాంగానికి సూచనలు ఇస్తున్న కలెక్టర్, ఎస్పీ

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్న ఏకైక సంకల్పంతో జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మోలిక వసతుల కల్పనతో పాటు భద్రతాపరమైన అంశాలపై అధికారులను పరుగులు పెట్టిస్తూ జోరుగా హుషారుగా జిల్లా రథసారథులు బుల్లెట్ స్పీడ్ తో చకచకా ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర మంత్రుల కమిటీ పర్యటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగానికి కొత్త జోష్ నింపాలన్న సంకల్పంతో బుల్లెట్ బండి ఎక్కి వినూత్న పర్యటనతో ఆకట్టుకున్నారు.. జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ లు. బుధవారం భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే లక్ష్యంగా, తమ హోదాలను ప్రక్కన పెట్టి ఒకే బుల్లెట్ ద్విచక్ర వాహనంపై ఇరువురు పుట్టపర్తిలో గల్లి గల్లి తిరుగుతూ విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లపై జరుగుతున్న అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్యమంత్రి లతోపాటు ఎంతోమంది దేశ విదేశాల నుండి ప్రముఖులు విచ్చేస్తుండడం, లక్షలాదిమంది భక్తులు రానున్న దృష్ట్యా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. రెండు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ట్ దృష్ట్యా భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక నిఘాను ఉంచారు. ఇటు మోలిక సదుపాయాలతో పాటు శాంతిభద్రతల కు ఎలాంటి విఘాతం కలగ కుండా గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. పుట్టపర్తి లోని పెట్రోల్ బంక్ వద్ద నుంచి మొదలుపెట్టి, పెరేడ్ గ్రౌండ్ దారిలో ఎడమవైపు పార్కింగ్ ఏరియా, పోలీస్ పెరేడ్ గ్రౌండ్, వెస్ట్ గేట్ వద్ద చింత తోపు, చిన్నపల్లి స్కూల్ వద్ద పార్కింగ్ ఏరియాలలో చేస్తున్న ఏర్పాట్లను, భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీలు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, త్రాగునీరు, ముఖ్యంగా లైటింగ్ ఏర్పాట్లను 13వ తేదీలోగా పూర్తి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్తు, పంచాయతీ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే చెత్త కుండీలు ఏర్పాటు చేసి పారిశుద్ధ్యాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఎయిర్ పోర్టు, హెలిపాడ్, రైల్వే స్టేషన్, కర్ణాటక నాగేపల్లి నుంచి పుట్టపర్తి వచ్చే రోడ్డు, ఎయిర్ పోర్ట్ నుంచి గణేష్ సర్కిల్ వరకు రోడ్డు పక్కన జంగిల్ క్లియరెన్స్ చేసి, చెత్తను, విరిగిపోయిన కొమ్మలను తొలగించి అద్దంలా ఉంచాలని సూచించారు. చిత్రావతి నది ఆవలి వైపు చదును చేసి, గ్రావెల్ వేసి అభివృద్ధి చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వద్ద కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు బయట ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను ఎక్కడెక్కడ పార్కింగ్ ఏరియాలలో ఉంచాలో తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అక్కడ ఒక హెల్ప్ డెస్క్, పురుషులు, మహిళలకు విడివిడిగా తాత్కాలిక మరుగుదొడ్లు, అవి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియా వద్ద అవసరమైన మేరకు లైటింగ్ ఉండాలని సూచించారు. అలాగే 24 7 ప్రకారం త్రాగునీరు అందుబాటులో ఉంచాలని ఇందుకు షిఫ్టులవారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతిచోట ఫుడ్ అరేంజ్మెంట్స్ ఉండాలని, ఆహారం తిన్న తర్వాత ఎక్కడపడితే అక్కడ పడి వేయకుండా చెత్త కుండీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పబ్లిక్ హెల్త్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం హిల్ యు స్టేడియంలో జరుగుతున్న పనులను కలెక్టర్ మరియు ఎస్పీలు పరిశీలించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆర్టీఓ కరుణసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహ, డిపిఓ సమత, తహసీల్దార్ కళ్యాణ్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బుల్లెట్ బండి పై పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌లు

# ప్రజల క్షేమమే కూటమి లక్ష్యం

ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మిస్తాం : మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**

రాష్ట్రం లోని నిరుపేదలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి సవిత పేర్కొన్నారు, పట్టణంలోని స్థానిక అర్బన్ కాలనీ లో బుధవారం మంత్రి సవిత గృహ నిర్మాణ భూమి పూజ చేశారు,శిలీత్రిఅర్బన్ గృహ నిర్మాణ పథకం కింద స్థలాలు ఉన్న లబ్ధిదారుల గృహ నిర్మాణాలకోసం కూటమి ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందని,ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే మా ధ్యేయం అన్నారు మంత్రి,గతం లో ఒక్క ఛాన్స్ అని అడిగి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలను ఇబ్బందులు పెట్టి,రాష్ట్రాన్ని నాశనం చేశారు అన్నారు, వైసీపీ హయం లో సగంలో నిలిపివేసిన పనులను మేము పూర్తి చేస్తున్నామని, వైసీపీ నిలిపివేసిన పనులను మేము చేస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు గృహ యజమానులు పాల్గొన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

## ఉత్సాహంగా జిల్లా యువజనోత్సవాలు

4 >>

02ATP27_02ATP27.qxd 12-11-2025 PM 10:42 Page 1



## ఉగ్రదాడిని నిరసిస్తూ టిడిపి ర్యాలీ



ర్యాలీలో నాయకులు, విద్యార్థులు

హిందూపురం నవంబర్ 12 ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం ఢిల్లీలో జరిగి న ఆత్మాహుతి దాడిని ఖండిస్తూ స్థానిక తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ జరిగింది. చిన్న మార్కెట్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ మెయిన్ రోడ్డు మీదుగా ప్రదర్శన కొనసాగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏలు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, పార్టీకన్వీనర్లు ప్రెస్‌వెంకటేష్, రాము, టిఎన్ఎస్ ఎఫ్‌అధ్యక్షులు యుగంధర్, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..ఎంపీటీసీ



క్రీడా దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

డి.హిరెహాళ్ నవంబరు 12 ప్రభాతవార్త



ఎంపిటిసిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో నిలుస్తూ జన్మనిచ్చిన గ్రామానికి, చదువు నిచ్చిన విద్యాలయానికి మంచి పేరు తేవాలని చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఆయన తన సొంత నిధులతో క్రీడ దుస్తులు పంపిణీచేసి జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి ప్రవీణ్ ను సత్కరించి రూ.2000లు ప్రోత్సాహకం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీటీసీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే పోటీతత్వం అలవర్చుకొని అటు క్రీడల్లోనూ ఇటు చదువులోనూ పోటీపడుతూ రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయురాలు అనుంాధ, పీఈటీలు కేశమ్మ, అశోక్‌లు ఎంపీటీసీ మల్లికార్జున ను సన్మానించి విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి నెట్ బాల్ క్రీడకు ఎంపికైన ప్రవీణ్ ను ఉపాధ్యాయ బృందం సన్మానించి అభినందనలు తెలుపుతూ మరిన్ని జాతీయ క్రీడల పోటీలకు ఎంపిక కావాలని అందుకు అవసరమైన ప్రోత్సాహం ను తాము అందిస్తామని ఉపాధ్యాయ బృందం విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భీమలింగ, శంకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బొమ్మన హాల్ నవంబర్ 12 ప్రభాతవార్త



ప్రారంభోత్సవానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బొమ్మనహాళ్ మండలం దర్గా హోన్నూరు గ్రామం లో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు కోటి రూపాయలు వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో నూతన ఆరోగ్య కేంద్రం ఊరు బయట నిర్మాణం చేపట్టడంతో తాగుబోతులకు నిలయంగా మారింది. ఆస్పత్రి కాంపౌండ్ లోనే మందుబాబులు తాగిన కాళీ సీసాలు, బాటిల్స్ అక్కడే పారి వేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## చిన్నారులకుచెడిపోయిన కోడిగుడ్లు

బొమ్మన హాల్ నవంబర్ 12 ప్రభాతవార్త



చెడిపోయిన కోడిగుడ్లు



కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొమ్మనహల్ మండలంలోని పలు గ్రామాలలో అంగనవాడి కేంద్రాల్లో చిన్నారులకు చెడిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారు. కోడిగుడ్లు ఉడకపెట్టితే చెడిపోయినవి చిన్నారులకు ఇస్తున్నారు. దీంతో పిల్లలుఅనారోగ్య పాలవుతున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పగిలిపోయిన గుడ్లు కుళ్లిపోయి పురుగులు దర్శనమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు కూరగాయలు బిల్లు ఆరు నెలలుగా మంజూరు చేయకపోవడంతో ఏ అంగన్వాడి కేంద్రంలోనూ మెనూ ప్రకారం పిల్లలకు అన్నం వడ్డించడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలలో మెనూ చాట్ అమలు చేయడం లేదు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయవలసిన సిడిపిఓ, సూపర్వైజర్లు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టారాజ్యంగా మెనూ పాటిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్వాడి కేంద్రాలపై తనిఖీలు ముమ్మరం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఉమామహేశ్వర నాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన వై సి పి నాయకులు

బ్రహ్మ సముద్రం నవంబర్ 12 ప్రభాతవార్త



ఉమా మహేశ్వర్ నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ని నియమించినందుకు బ్రహ్మసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లికార్జున, పడమర కోడిపల్లి సర్పంచ్ గంగాధర, జిల్లా సెక్రెటరీ గోపాల్ రెడ్డి, జిల్లా బూత్ కన్వీనర్ మహేష్ స్వామి లు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి దుశ్యాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

హిందూపురం టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సర్పంచ్ మంజునాథ్

విద్యార్థులు విద్యతోపాటు సేవా భావాన్ని కూడా అలవర్చుకోవాలని హిందూపురం రూరల్ పూలకుంట సర్పంచ్ మంజునాథ్ అన్నారు. ఎస్ డి జి ఎస్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ మంజునాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజునాథ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొనడం వల్ల విద్యార్థులు సమాజంపై అవగాహన నాయకత్వ లక్షణాలు గ్రామీణ ప్రాంతం యొక్క జీవన విధానాలు గ్రామీణ ప్రాంత వాసుల జీవనశైలి ఆర్థిక స్థితిగతులు విద్యార్థులకు దోహదపడతాయని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిహారం సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తాం

డి.హిరెహాళ్ నవంబరు 12 ప్రభాతవార్త



జాతీయ రహదారి విషయమై ఆర్డీవోతో చర్చిస్తున్న జాయింట్ కలెక్టర్

జాతీయ రహదారి 150 ఏ నిర్మాణం కు అక్విజేషన్ చేసిన స్థలాలకు రెండు నెలల్లోగా పరిహారం అందించి సమస్య పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. బుధవారం డి. హిరెహాళ్ మండల కేంద్రం లోని జాతీయ రహదారిని ఆయన కళ్యాణదుర్గం డివిజనల్ అధికారి వసంత బాబు, తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించి బాధితులకు పరిహారం ఎందుకు అందలేదని ఆర్డీవో ను విచారించారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి నిర్మాణం కు శివలింగ తాత మఠం, రాఘవేంద్రస్వామి దేవాలయం, పోలీస్ స్టేషన్ లు అక్విజేషన్ అయ్యాయి. ఆ మూడింటిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి వీటి సమస్యను రెండు నెలల్లో పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణం కు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. గురుప్రసాద్ రెడ్డి,మండల సర్వేయర్ రవితేజ, ఈవోపీఆర్డి యోగానంద తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

కంబదూరు, నవంబర్ 12, ప్రభాతవార్త



శతాధిక వృద్ధురాలు గంగమ్మ ( ఫైల్ ఫోటో)

కంబదూరు మండల కేంద్రంలోని ఆర్డిటీ కాలనీకి చెందిన శతాధిక వృద్ధురాలు గంగమ్మ (102) మంగళవారం మృతి చెందారు. చిన్న కుమారుడు గంగాధర వద్ద గంగమ్మ ఉంటున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తడంతో, వయోభారంతో మరణించారు. గంగమ్మ మృతదేహానికి స్వగ్రామంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.ఆమెకు ముగ్గురు కుమారులు నరసప్ప,నాగరాజు,గంగాధర,ఒకుమార్తె నారాయణమ్మఉండగా,అయితేగతంలోపెద్ద కుమారుడు మరణించగా గత కొద్దిరోజులు కుమార్తె కూడా కన్నుమూశారు. ఆరు మంది మనుమల్లు, మనవ రాళ్ళు , ముని మనమలు ఉన్నారు. కుమార్తె మరణించిన మూడు రోజులకే గంగమ్మ తుది శ్వాస విడిచారు.

## తూతూ మంత్రంగా పిజిఆర్ఎస్ పరిష్కారం

### అర్జీదారుడు మల్లికార్జు

బ్రహ్మసముద్రం నవంబర్ 12 ప్రభాతవార్త

సంతేకొండాపురం పంచాయతీ పరిధిలోనీ మూడు గ్రామాల యందు ఉన్న గ్రామకంఠం, దేవాదాయ, స్మశానవాటిక సంబంధించినభూములు ఆక్రమణలకు గురయ్యాయి. వీటికి సంబంధించి రెవిన్యూ అధికారులు భూములు సర్వేచేసి వాటికి సంబంధించి సరిహద్దులు చూపించాలని సంతే కొండాపురం వాసి కలెక్టర్కు పిజిఆర్ఎస్లో అర్జిదారుడు మల్లికార్జున ఫిర్యాదు చేయగా మంగళవారం రోజు సాయంత్రం రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయి లోకి వచ్చి దేవాదాయ, గ్రామకంఠం, స్మశానస్థలాల భూములను సర్వేచేస్తామని నాకు తెలియజేసి,సర్వేచేస్తున్నట్టు నాతో ఒక ఫోటో తీసుకుంటాము అని చెప్పి తూతూమంత్రంగా సర్వేచేసి పూర్తిగా హద్దులుచూపించినట్టు రెవెన్యూ అధికారులు కొంతమంది మీడియా మిత్రులకు తప్పుడు సమాచారం ఇచ్చి వార్తలు రాపించడం సమంజసం కాదని అర్జీదారుడు మల్లికార్జున పత్రికా ముఖంగా తెలియజేశారు . మేము పి.జి. ఆర్ ఎస్ లో ఫిర్యాదులు తెలిపిన మేరకు అన్నింటికి పూర్తిగా సర్వే చేసి హద్దులు చూపించాలి, లేని పక్షంలో మరోసారి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని అర్జీదారుడు మల్లికార్జున తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

- 16నెలల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకున్నారు
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం
- ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవిఆర్



పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపాశ్రేణులు

కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చామని గుర్తు చేశారు. మూడు కళాశాలలను పూర్తి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. 16 నెలల్లో ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా నకిలీ మద్యం, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. మహిళల ప్రాణ, మానాలు పోతున్నా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రశ్నించకుండా ఎక్కడ దాక్కున్నారో తెలియడం లేదన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అక్కడి నుండి వైకాపా శ్రేణులు పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ భవాని, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ, మండల అధ్యక్షులు ఖలీల్, రాము, కౌన్సిలర్లు లింగన్న, దర్గా చెన్నమ్మ, కుమారి, జెసిబి చాంద్‌బాషా, గుత్తి, పామిడి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

బెలుగుప్ప, నవంబర్ 12 ప్రభాతవార్త




విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస అకాడమీ హైదరాబాద్ వారి సహకారంతో ఒలంపియాడ్ ఐఐటి అంతర్రాష్ట్ర ఒలంపియాడ్ పోటీలు ప్రతిభ పరీక్ష ఏమ్యాట్ (ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్) పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులతో అక్టోబర్ 18 వ తేదీన నిర్వహించిన అంతర్రాష్ట్ర ఒలంపియాడ్ పోటీ పరీక్షలకు 1000 మందికి పైగా పాల్గొన్నారు. ఈ పరీక్షలలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని పి.దీక్షిత మొదటి స్థానం, ఐదవ తరగతి విద్యార్థి కే.చరణ్ సాయి మూడవ స్థానం, మూడవ తరగతి విద్యార్థి జి.మధుసూదన్ మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచి తమ పాఠశాలను మండల కీర్తిని చాటిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వేముల సుమా అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం స్థానిక బలిజ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 26 మందికి గాను 17.48 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దత్త మండలాల కలెక్టర్ మన్రోకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



మన్రో సమాధి వద్ద కలెక్టర్ నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బ్రిటిష్ హయాంలో దత్త మండలాల కలెక్టర్ సర్ థామస్ మన్రో సమాధి వద్ద బుధవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గుత్తి కోట గురించి వివరాలను కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట పైకి వెళ్లేందుకై పర్యాటకుల సౌకర్యార్థం రహదారి ఏర్పాటుచేస్తామని హామీఇచ్చారు. త్వరలో కోటనుసందర్శిస్తానని తెలిపారు. అదేవిధంగా కోటనుపర్యాటపరంగా అభివృద్ధి చేసేందుకు తగు నివేదిక సమర్పించాలని పురావస్తు శాఖ అధికారులకు జిల్లాకలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా, కోట సమితి సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి

లేపాక్షి, నవంబర్ 12 ప్రభాతవార్త



ఏపిఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వారాలుగా ఉపాధి హామీ బిల్లులు తమకు అందలేదన్నారు. దీంతో కూలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వంద రోజులు పని పూర్తి చేసుకున్న వారికి జాబ్‌కార్డు, కూలీలకు అదనపు పని మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్లు లేని కాలనీలు చేసేందుకే సిమెంట్ రోడ్లు

- రాజీవ్ కాలనీలో...రూ.3 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం
- మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం

గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త



రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

పట్టణంలోని రాజీవ్‌కాలనీలో స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్ 3 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం పనులు ప్రారంభించారు. మంత్రి సవితమ్మ ఆదేశాలతో కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సర్పంచు సరోజ నాగేనాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, నిడిమామిడప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, కక్కల రఘునాథ్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, పసుపులేటి శ్రీనివాసులు, మేకల జయరాం, అజంతుల్లా, స్థానిక నాయకులు మల్లికార్జున, సద్దాం, రమణ తదితరుల సమక్షంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మట్టి రోడ్లు లేని కాలనీలుగా పట్టణాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి సవితమ్మ ఆదేశాలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు కన్వీనర్ బాలకృష్ణచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ మహేంద్ర, సుబహన్, రోహిత్, వెంకటాచలం, గుమ్మయ్యగారిపల్లి ప్రకాష్, ఉస్మాన్, మామిడికాయల హరి, టైలర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహితమే ప్రభుత్వ పరమావధి

- ఎంపి అంబికా, ఎమ్మెల్యే జయరాం

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త



తాగునీటి పథకాన్ని ప్రారంభించిన దృశ్యం



సిసి రోడ్డు ప్రారంభిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రాధాన్యతగా, ప్రజాహితమే పరమావధిగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అనంతపురం ఎంపి అంబిక లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ లు పేర్కొన్నారు. పట్టణ శివారులో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎంపి నిధులతో చేపట్టిన తాగునీటి పథకం పనులను వారు ప్రారంభించారు. అనంతరం మండలంలోని కరిడికొండ గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో 170 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపాలిటీకి ఇంటింటా తాగునీటి పథకాన్ని అమలు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఇఒ ప్రభాకర్‌నాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీనా, నాయకులు పి.కృష్ణయ్య, సుధాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కరిడికొండ సూరి, రవితేజ నారాయణస్వామి, బోర్‌వెల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన హనకనహాల్ విద్యార్థి

కనేకల్లు నవంబర్ 12 ప్రభాతవార్త



జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని ని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన హనకనల్ విద్యార్థిని బోయ సుస్మిత. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది గత వారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల లో ఉత్తమ ప్రతిభ చూపిన జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థిని బోయ సుస్మిత జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధాన ఉపాధ్యాయుడు వై వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు.రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి బోయ సుస్మిత ను ,వ్యాయామ ఉపాధ్యాయురాలు కె.సరిత ను ప్రధానోపాధ్యాయులు వై వేణుగోపాల్ గారు ,విద్యార్థిని తండ్రి వసంత్ కుమార్,ఉపాధ్యాయులు మునేయ్య, రవీంద్ర, ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రసన్న, ఆదినారాయణ, నాగిరెడ్డి అభినందించారు.

## ప్రజా ఉద్యమంలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

- భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తల నడుమ సాగిన నిరసన ర్యాలీ
- కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తీరుతాం

కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నవంబర్ 12 ప్రభాతవార్త



ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కళ్యాణదుర్గంలో సాగిన నిరసన ర్యాలీలో వైసీపీ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. సమన్వయకర్త తలారి రంగయ్య, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో పట్టణములోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ భారీ ఎత్తున తరలి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తల జన సందోహం నడుమ హోరెత్తిన నినాదాలతో సాగింది. మాత్మ గాంధీ సర్కిల్ డి సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ కూడళ్ళ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలనలో రాజ్యాంగ స్ఫూర్తిని చాటి చెప్పాలని ప్రజా శ్రేయస్సు కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన మెడికల్ కళాశాలలో ప్రతిభావంతులైన పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో లేకుండా చేయడమే కాకుండా కార్పొరేట్ శక్తుల కొమ్ము కాసేందుకు కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తోందని మండిపడ్డారు. అందుకే మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించేలా ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ అద్భుతంగా నిర్వహించామని తమపార్టీ అధినేతఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ అద్భుతంగా నిర్వహించామని తమపార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి న్యాయకత్వంలో రాష్ట్ర గవర్నర్కు ప్రజాభిప్రాయ నివేదికను అందజేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ్‌దుర్గం ఎమ్మెల్యే పై రంగయ్య మండిపడుతూ బీటీపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే కాలువల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రకటించడం మాని ఎప్పుడో పూర్తి అయిన బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తామని లోకేష్ బాబుతో చెప్పించడం వారి అవగాహన రాహిత్యాన్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సొంత నిధులతో కార్యక్రమాలు చేస్తున్నామని ప్రకటించుకోవడం సత్య దూరమని, బెల్టు షాపుల ద్వారా 20 30 రూపాయల మేరకు అధికంగా ధర వసూలు చేసి పేదవాడు సొమ్మును దోచుకున్న డబ్బుతోనే విగ్రహాలు పెడుతున్నారని ఆరోపించారు. తన ఆరోపణలు నిజం కాకపోతే విలేకరుల సమావేశం నిర్వహించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని ఆయన సవాలు చేశారు. ర్యాలీ అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ, రఘునాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోయే తిప్పేస్వామి, మున్సిపల్ కన్వీనర్ ఈడిగ సుధీర్, మహిళా నాయకురాలు చందన శివాజీ, అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం : చంద్రబాబు , నారా లోకేష్ మాటలు నమ్మే పరిస్థితి లేదు

## మెడికల్ కాలేజీలు అమ్ముకోవడం సిగ్గుచేటు విశ్వవిద్యాలయాల్లో ఎన్నికల నిర్వహించండి ఏ ఐ ఎస్ ఎఫ్ బస్సు యాత్ర ముగింపు సభలో ఈశ్వరయ్య

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 12 ప్రభాతవార్త

విద్యారంగాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారని వారి బారి నుండి పరిరక్షించుకోవడానికి విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. విద్యారంగ పరిరక్షణ కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాత నిర్వహించి ముగింపు సభను బుధవారం అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి అధ్యక్షతన జరిగిన సభకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం,వేలాది విద్యార్థుల ఏఐఎస్ఎఫ్ నినాదాల మధ్య ముగింపు సభ విజయవంతంగా ముగిసింది. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ఎన్నికలకు ముందు యువగలం పాదయాత్ర పేరుతో నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఊరూరా తిరిగి విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేసి అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నియంత పోకడలతో కనీసం విద్యార్థులతో చర్చలు జరుపుకుంటా ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి అధినేత ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పబ్జి గేమ్ లు ఆడుకుంటూ కుళాయపన చేస్తున్నాడని ఆరో పించిన పెద్ద మనుషులు ఈ రెండేళ్ల కాలంలో విద్యారంగాన్ని పరిరక్షిం చకుండా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నారా అని ధ్వజమెత్తారు. చంద్రబాబు తనయుడు లోకేష్ అమెరికాలో చదివి గోల్డ్ మెడల్ సాధించాడని విద్యాశాఖ మంత్రి అయితే రూపురేఖలు మారుస్తానని నమ్మబలికి విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసారని మండిపడ్డారు. సంక్షేమ హాస్టల్లో పౌష్టికాహా ర లోపంతో కనీసం తాగునీరు వసతి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు ధరలు మండిపోతున్న విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్‌లు పెంచకపోవడం గుద్దురంగా ఉందన్నారు. చాలా హాస్టల్లో దోమలతో సంగీతం పందులతో సహవాసం చేస్తున్న విద్యా ర్థులను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్డీఏ పాలనలో విద్యా ప్రవేట్టీకరణ జరుగుతుంటే అందుకు రెండువంతలుగా రాష్ట్రంలో 4వేల పాఠశాలను మూతపడ్డాయని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాలలో రూపురేఖలు మార్చుతామని చెప్పిన నారా లోకేష్ కనీసం కాకినాడ అనంతపురం లాంటి జె ఎన్ టి యు కళాశాల లో అడ్మిషన్లు లేవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని అన్నారు ఇంజనీరింగ్ పూర్తి చేసి 10 లక్షల మంది యు వకులు రోడ్లపై తిరుగుతుంటే ఉద్యో గ అవకాశాలు ఎక్కడ చూపిం చార న్నారని నిలదీ శారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిందెల నాసర్ జి మాట్లా డుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ఖబడ్దార్ అంటూ బిందెల నాసర్ జి హెచ్చరించారు . మిస్టర్ నారా లోకేష్ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వారికి అమ్మడానికి మీ అబ్బ సొత్తుకాదు అంటూ ప్రశ్నించారు. కార్మిక , శ్రామిక వర్గ కుటుంబాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఉద్దేశంతోనే మెడి కల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు 4400 కోట్ల రూపాయలు స్కాలర్షిప్లు బకాయిలు ఉంటే 400 కోట్లు ఇస్తామని బేరం ఆడడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.10 లక్షల మంది విద్యార్థులు రోడ్లపై తిరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. విజన్ ఉంది 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మ బలికిన తండ్రి కొడుకులు గూగుల్ డేటా సెంటర్, అమరావతి, పోలవరం చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పట్టించు కోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఎన్ని కలు నిర్వహించి సమాజంలో నైతికత ఉన్న వారిని చట్టసభలకు పంపాలని డిమాండు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరై ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శులు వలరాజులు మాట్లాడారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్,సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె. రాజారెడ్డిలు వేదిక పై ఆశీనులైనారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చలపతి, మస్తాన్, ఫణీంద్ర, నాగభూషణం, సాయి, సాబీర్, రవికుమార్, నాయకులు హనుమంతు, ఆంజనేయులు, వెంకట, నాయక్, నరసింహ, మంజునాథ్, చందు, ఉమా మహేష్, మోలిక, హారిక, రాధా, జ్యోతి, నాని, సాయి, సుమన్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్ ఆధ్వర్యంలో పాడిన విప్లవ గేయాలు విద్యార్థులను బాగా ఆకట్టుకున్నాయి.

# హోరెత్తిన ప్రజా ఉద్యమం..!

## - మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి..!

## - మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిరసనలు - మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి !





నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నేతలు



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

రాప్తాడు, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాప్తాడు మండల కేంద్రంలో భవ్యతరమైన ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. "ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడాలి–ప్రైవేటీకరణను ఆపాలి" అనే నినాదాలతో వైఎస్సార్సీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని, మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా కొనసాగించారు. అనంతరం తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వైద్య విద్యార్థుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం, పేదలకు అందుబాటులో ఉన్న వైద్య విద్యను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లా డుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలలో ఒకటి పేదలకు వై ద్య విద్య, వైద్యం అందుబాటులో ఉండాలి. ఆ కలను నెరవే ర్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం రాష్ట్ర ప్రజలకు నష్టం. ఈ నిర్ణయాన్ని రద్దు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది వారు హెచ్చరించారు.

# ఎస్ఎఫ్ఐ దృష్టికి వచ్చిన సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలి

## - బిసి వెల్ఫేర్ డిడికి వినతి పత్రం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

నవంబర్ మూడవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు దాదాపు 5 రోజులు 500 కిలోమీటర్లు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర సందర్భంగా వచ్చిన సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నవంబర్ మూడో తేదీ నుంచి ఏడవ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జీపుయాత్ర నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, బిసి సంక్షేమ హాస్టల్లో సమస్యలను తెలుసు కున్నామన్నారు.

తాడిపత్రి ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ఉన్న దాని ప్రారంభించలేదన్నారు అలాగే కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల ఆ హాస్టల్ పాములకు పందులకు చీడపురుగులకు ఆవాసా లుగా మారాయి అన్నారు. గుత్తి పట్టణంలో ప్రభుత్వ బాలికల పాఠశాలకు వెళ్లే విద్యార్థునులు ఎస్సీ సంక్షేమ హాస్టల్ నుండి దాదాపు రెండున్నర కిలోమీటర్ దూరం ప్రయాణి ంచాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు ఆ హాస్టల్ కు రవాణా సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ వారితో మాట్లాడాలన్నారు. గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా గతంలో బాలికలకు హాస్టల్ ఉండేదనీ కరోనా కాలంలో ఆ హాస్టల్‌కు అద్దె చెల్లించలేక మూసివేసిన పరిస్థితి ఉన్నదని తక్షణమే ఆ హాస్టల్లను ప్రారంభించాలన్నారు. ఉరవకొ ండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అను బంధంగా గర్ల్స్ హాస్టల్లో ఏర్పాటు చేయాల న్నారు. అలాగే ఎస్సీ, బీసీ బా లుర సంక్షేమ హా స్ట శిథిలావస్థకు చేరు కున్నాయని ఆ హాస్టల్లను పునని ర్మించాల న్నారు. ఆత్మకూరులో కూడా జూనియర్ కళాశాల అనుబంధంగా హాస్టల్లో ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కళ్యాణదుర్గం హాస్టల్లో తోటలో ఉన్నదని దానిని జనావాసాల్లో ఏర్పాటు చేసే దిశగా పరిష్కారం చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మినరల్ వాటర్ సదుపాయం కల్పించాలని అన్నారు. గార్లదిన్నె, ఆత్మకూరు, ఉరవకొండ ప్రాంతాలలో కొత్తగా హాస్టల్లో ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సమస్యలను వీలైనంత తొందరగానే పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివ, నాయకులు విజయ్, ఓము, జయవర్ధన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



బిసి వెల్ఫేర్ డిడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# 10వ తరగతి ఫీజును నవంబర్ 25లోపు చెల్లించాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

2026కు సంబంధించి పదవ తరగతి ఎస్ఎస్సి, ఓఎస్ఎస్సి, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్, పరీక్ష తప్పిన విద్యార్థులు ఈ నెల 25లోపు ఎటువంటి అదనపు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇక అపరాధ రుసుము రూ.50తో డిసెంబర్ 3, రూ.200లతో 12, రూ.500లతో డిసెంబర్ 15న కూడా చెల్లించ వచ్చని తెలిపారు.

# యూనిట్-2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో బి.యాలేరు గ్రామంలో యూనిట్-2 మూడవ రోజు జాతీయ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ సర్పంచ్ ఎ.రేణుకమ్మ సహకారంతో శిబిరం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఆర్.డి.టి పాఠశాల ఆవరణంలో, గ్రామ ప్రధాన రహదారుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళీధర్, పి.ఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ఫిట్నెస్‌తోనే బస్సులు నడపాలి..

## రవాణా అధికారి ఉదయకుమార్ నాయుడు

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 12 , ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బస్సులు పూర్తి ఫిట్నెస్ ఉంటేనే నడపాలని జిల్లా రవాణా అధికారి ఉదయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాల, కళాశాలలకు చెందిన బస్సులను ఆయన ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తనిఖీలలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో తనిఖీలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి బస్సును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఆర్టీవో అధికారి ఉదయ్ కుమార్ నాయుడు జిల్లా వ్యాప్తంగా 560 ప్రైవేట్ స్కూలు మరియు కాలేజీ బస్సులు నడుస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో తనిఖీలు చేపట్టామన్నారు. ఆయా నియోజకవర్గ కేంద్రాలకు బస్సులను రప్పించి నిబంధన మేరకు నడుచుకుంటూ ఉన్నాయా లేదా అన్నవిషయాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే నివారణకు బస్సులో ఏర్పాటు చేసుకోవలసిన అగ్నిమాపక సాధనాలు, వాహనాల ఫిట్నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్ తో పాటు ప్రధానంగా అత్యవసర ద్వారం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల బస్సు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు కూడా తప్పవన్నారు. ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో తమ బస్సులను ఖచ్చితమైన కండిషన్లో ఉంచుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఖచ్చితంగా నిబంధనలు పాటించి ప్రమాద నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత కూడా వారిపై ఎంతైనా ఉందన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జడ్పిహెచ్ఎస్ తోపుదుర్తి విద్యార్థినులు



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

నవంబర్ 9, 10లో విశాఖపట్నంలో ఎస్జిఎఫ్ ఎపి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ కాంపిటీషన్స్ కం సెలక్షన్స్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు అండర్-19 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం తోపుదుర్తి పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఎం.లిఖిత 200 మీ.ఇండి విజ్వల్ మెడ్లీ, 200 మి.బ్రెస్ట్ స్ట్రోక్‌లలో రెండు బంగారు పతకాలు, 200 మి.లో ఎటర్‌ప్లైలో వెండి పతకం, జి.బెస్సీ 200ఎంటి మెడ్లీ, 200మీ.బటర్‌ప్లైలో రెండవ స్థానంలో నిలిచి వెండి పతకాలు, 100ఎం. బటర్‌ప్లైలో రజత పతకాలు సాధజించినందుకు హెచ్ఎం సాంబశివారెడ్డి, పిడి ఎం.శ్రీవాణి, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దోపిడి రాజ్యం

## - చంద్రబాబు తన పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలనైనా తెచ్చారా.. - ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీ పరం కానివ్వం - మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడి రాజ్యం కొనసాగుతోందని, మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. బుధవారం నియో జకవర్గ కేంద్రంలో సమన్వయ కర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ నిర్వహించారు. దర్గా వద్ద నుంచి వైఎస్ఆర్ సర్కి ల్ వరకు వచ్చి డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ర్యాలీ కొనసాగిస్తూ తహశీల్దారు కార్యాలయం వరకు పెద్ద ఎత్తున యువత విద్యార్థులు వైఎస్ఆర్‌సిపి శ్రేణులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు తహశీల్దారు కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దారు సురేష్‌బాబుకు వినతిప త్రం అందించారు. అనంతరం డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, రాష్ట్రంలో 8వేలకోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టి ఏడు కళాశాలలను అందుబా టులోకి తెచ్చారని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలలను 30 నుంచి 70 శాతం పనులు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 పది కళాశాలలను తన బినామీలు, బంధువులు, వర్గీయులకు కట్టబెట్టేందుకు ప్రైవేట్ పరం చేయడానికి జీవో విడుదల చేశారన్నారు. దీని కారణంగా పేద ప్రజలకు వైద్య విద్యతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో ఉండదని ఆయన తెలిపారు. చే తనైతే ప్రజలకు న్యాయం చేయాలని ప్రజల సొత్తును అన్యా క్రాంతం చేస్తే సహించే ప్రసక్తి లేదన్నారు. నేడు అన్యాయాన్ని ప్రశ్నిస్తే వైఎస్ఆర్‌సిపి శ్రేణులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. వచ్చేది మా ప్రభుత్వం..మాకు కేసులు కొత్తకాదని ఆయన తెలిపారు. న్యాయం కోసం మాట్లాడుతున్నామని ప్రభుత్వ ఆధీనంలోని మెడికల్ కళాశాలల నిర్మాణాలు జరగాలన్నారు. కూట మి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణకు ప్రజా ఉద్యమం కొనసా గుతుందని ఇప్పటికే కోటి సంతకాల సేకరణకు పార్టీలకు అతీతంగా మద్దతు వస్తోందన్నారు. టెండర్లలో ఎవరైనా పాల్గొని మెడికల్ కళాశాలలను దక్కించుకుంటే వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని ఇప్పటికే వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి చెప్పిన విషయాన్ని సాకే శైలజానాథ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, ఆరు మండలాల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్లు, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, ఎన్వి.నారాయణ, మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, చామలూరు రాజగో పాల్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్



డిప్యూటీ తహశీల్దారు సురేష్‌బాబు కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

# పి4 మోడల్ ను ప్రైవేటీకరణ అనడం వైకాపా అవివేకానికి నిదర్శనం

## క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు

గుడిబండ నవంబర్ 12 ప్రభాతవార్త



బాలేపల్లి రాజు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 మోడల్ విధానాన్ని అర్థం చేసుకోలేక వైకాపా నాయకులు ప్రైవేటీకరణ అనడం వారి అవివేకానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పి4 మోడల్ విధానం పై వైకాపా నాయకులు అవివేకపు మాటలు మాట్లాడటం తగదని మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం అంటూ రాష్ట్ర ప్రజల్ని మభ్యపెడుతున్నారని,గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టిన వైకాపా నాయకులు మళ్ళీ ఆపద్దపు మాటలతో జనం మధ్యలోకి వస్తున్నారని రాష్ట్ర ఖజానాను గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం పి4 విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు దిగజారుడు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# గేమ్స్‌లో ప్రతిభ చూపిన పుట్లూరు విద్యార్థులు




విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురంలోని మాంటిస్సోరి ఎలైట్ స్కూల్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి కురాష్ పోటీల్లో పుట్లూరు మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా అండర్-14 బాలుర విభాగంలో ఈ.నగేష్, అండర్-17 బాలుర విభాగంలో జి.నరేష్‌లు ప్రతిభ కనబరిచి వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునయాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల విద్యాధికారులు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, బిసిహెచ్‌డబ్లు శివారెడ్డి, పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న ఫయాజ్‌బాష

మెడికల్ విద్యార్థులకు అండగా మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గంలో బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హీరాపురం ఫయాజ్‌బాషా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైకాపా హిందూపురం సమన్వయకర్త టిఎన్ దీపికా ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఎంపిపి, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, జెడ్‌పిటిసిన, మాజీ జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 18న సామూహిక రుద్రాభిషేకం

తాడిపత్రిటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త



ఉమా సహిత చంద్రమౌళీశ్వరస్వామి

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన లక్ష్మీసత్యనారాయణస్వామి, ఉమా సహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 18వతేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శ్రీగణపతి పూజ, శ్రీఉమాచంద్ర మౌళీశ్వరస్వామికి షోడశోపచార పూజ, ఏకవార క్షీర రుద్రాభిషే కము, పంచామృతా భిషేకం, శివలింగా లకు సామూహిక రుద్రా భిషేకం, మహానైవేద్యం, మహామ ంగళ హారతి, కార్తీకమాసం మహ త్యం, కేదారేశ్వర కథ వివరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా శ్రీసాయి భక్తబృందం మహిళలచే శ్రీలలిత సహస్రనామ పారాయణం గావించనున్నారు. పెద్దఎత్తున భక్తులు పూజల్లో పాల్గొని స్వామి వారిని, అమ్మవారిని దర్శించు కోవా లని ఆలయ అర్చకులు తెలియచేశారు.

**CHANGE OF NAME**

I, Gousiya Shaik (Old Name) W/o K. Shameer, Residing at D. No:6-523, Azad Nagar, Anantapuramu City & District, A.P-515001. I have Changed my name from Gousiya Shaik (Old Name) to **KOTHACHERUVU GOUSIYA BANU** (New Name) Hence forth my name being called as **KOTHACHERUVU GOUSIYA BANU** for all Purposes

**CHANGE OF NAME**

I, RUKSANA BANU (Old Name) Resident of D.No.19-9-23, SATHYANARANA PETA, HINDUPUR Town & Mandal, Sri Satya Sai District -515201. I have Changed my name from RUKSANA BANU (Old Name) to **RUKHASANA** (New Name), Vide Affidavit Dated : 11.11.2025 before notary **R. BASAVARAJA,** Bengaluru.

# హాస్టల్స్ వార్డెన్ల జేఏసీ ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

నగరంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్స్ వార్డెన్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు సంక్షేమ శాఖల హాస్టల్స్ వార్డెన్లతో జేఏసీ ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా ఎస్.రాముునాయక్ (ఎస్సీ వెల్ఫేర్), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సి.మస్తాన్ (బీసీ వెల్ఫేర్), వైస్ ప్రెసిడెంట్స్‌గా రాజశేఖర్‌నాయుడు (బీసీ వెల్ఫేర్), నాగమణి (బీసీ వెల్ఫేర్), రామాంజనేయరెడ్డి (సోషల్ వెల్ఫేర్), బయపరెడ్డి (ట్రైబల్ వెల్ఫేర్), గురు ప్రసాద్ (సోషల్ వెల్ఫేర్), అశ్వర్థ( బీసీ వెల్ఫేర్), జనరల్ సెక్రెటరీగా మారుతి ప్రసాద్ (బీసీ వెల్ఫేర్), ఆర్గనైజ్ సెక్రెటరీగా చంద్రశేఖర్‌బాబు (ట్రైబల్ వెల్ఫేర్), జాయింట్ సెక్రెటరీలుగా శాంతాజ్ (బీసీ వెల్ఫేర్), జగన్నాథ్(సోషల్ వెల్ఫేర్), నాగరాజు(సోషల్ వెల్ఫేర్), గోవిందరెడ్డి (బీసీ వెల్ఫేర్), ఈరన్న (బీసీ వెల్ఫేర్), ఆదినారాయణ( సోషల్ వెల్ఫేర్), బాబు( సోషల్ వెల్ఫేర్), ట్రెజరర్‌గా సురాంజినేయులు (సోషల్ వెల్ఫేర్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్స్ వార్డెన్ల సమస్యలు పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. వార్డన్లకు ఏమైనా సమస్యలు ఉంటే జేఏసీ దృష్టికి తీసుకువస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. వార్డెన్ల సంక్షేమం కోసం జేఏసీ పనిచేస్తుందన్నారు. అందరం కలిసికట్టుగా సమస్యలు పరిష్కారం కోసము ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.




వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

# పేదలందరి సొంత ఇల్లు కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం నవంబర్ 12 ప్రభాతవార్త

పేదలందరి సొంత ఇంటి కలను 2029 నాటికి నెరవేరుస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలో పక్కా ఇంటిని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంత ఇంటి ప్రవేశాలను ఒక పండుగ వాతావరణ ంలో చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2014 19లో తెలుగుదేశం ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 13,311 పక్కా ఇళ్లతో పాటు టిడికో కింద మరో 1791 బహుళ అంతస్తుల గృహాలను మంజూరు చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఒక సెంటు స్థలంలో ఇల్లు నిర్మిస్తామనే హామీతో భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపిం చారు. వైకాపా నేతలు రైతుల నుంచి కారు చౌకగా భూములు సేకరించి ప్రభుత్వానికి కోట్ల రూపాయలకు విక్రయించి సొమ్ము చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలో రూ.3 కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆధారాలతో సహా తాము నిరూపించామన్నారు. పేదల గృహ నిర్మాణ పథకాన్ని వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. 2024లో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పేదల్లో ఆశలు మళ్లీ చిగురించాయన్నారు. తమ సొంత ఇంటి కల చంద్రబాబు తప్పక నెరవే రుస్తారన్న నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభు త్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలో 773 ఇండ్లు పూర్తి చేశామ న్నారు. నేడు పండుగ వాతావరణంలో వాటిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి పేదవారికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయం అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఆనాడు రూ.6 వేలతో ప్రారంభించగా, నేడు పట్టణ ప్రాంతాల్లో రూ.2.5 లక్షలతో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతోం దన్నారు. ఈఏడాది రాయదుర్గం పట్టణం లో 321 ఇండ్ల నిర్మాణం చేప ట్టడం జరిగిందన్నారు. వీటితో పాటు అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇల్లు కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామ న్నారు. 2029 నాటికి నియోజకవర్గ పరిధిలో పేదలందరికీ పక్కా ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, ఎల్లప్ప, రావుత్ రాజశేఖర్, పురుషోత్తం, ్నటకశాల హను మంతు, బండి భారతి, ప్రశాంతి, బుదురు తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు సొంతిల్లు అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్ నవంబర్ 12 ప్రభాతవార్త.

మడకశిర నియోజకవర్గంలో సొంతింటి కలలు నెరవేరుతున్న సందర్భంగా వేడుకలు నెలకొన్నాయి. ఇటీవల 70మందికి సొంత గృహాలు మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు. బుధవారం నేడు 68ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి భూమి పూజా మహోత్సవాన్ని నిర్వహించారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంతో సొంతిల్లు పొందబోతున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం నెలకొంది. ఎమ్మెల్యే స్వయంగా గునపంతో మట్టిని తవ్వి భూమిపూజ కార్యక్రమానికి నాందిపలికారు. సాంప్రదాయబద్ధంగా భూమి పూజలు నిర్వ హించిన ఎమ్మెల్యే ప్రారంభించిన ఇళ్లు సకాలంలో అనుకున్న సమయానికి పూర్తవ్వాలని, లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారునికి సొంతిల్లు అందజేత... మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని చౌటిపల్లి వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇంటిని లబ్ధిదారుని కుటుంబానికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అందించారు. సదరు ఇంటికి సంబంధించిన తాళాలను లబ్ధిదారులకు ఎమ్మె ల్యే అందించి, వారికి అభినందనలు తెలిపారు. సదరు ఇంటికి రిబ్బన్ కత్తిరించి, గృహప్రవేశం చేయించారు. ఎమ్మెల్యే స్వయంగా ఆ ఇంటిలో పాలు పొంగించి, టీ తయారుచేసి, లబ్ధిదారులతో కాసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మ న్ లక్ష్మీనారాయణ, మున్సి పల్ చైర్మన్ నరసింహ రాజు, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్తర్ సాహెబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ ప్రభావతి హనుమంతు, ఉమాశంకర్, పార్వతమ్మ, సుభద్ర, నాగేంద్ర, శ్రీనివాసులు, సుధాకర్ నాయక్, విక్రం, శీనప్ప, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇన్చార్జి రవికుమార్, డీలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



గృహాలకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

# ఉత్సాహంగా జిల్లా యువజనోత్సవాలు

## - ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ అన్సెట్ అనంతపురం, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ, అన్సెట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.రవిశంకర్ రెడ్డి, ఆర్ట్స్ కాళా వైస్ ప్రిన్సిపాల్ సహాదేవ్ దేవుడు, సెంట్రల్ యూనివర్సిటీ ఫాకల్టీ డా.ఓ.ప్రణతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్, జయ మారుతి, ఎస్సార్ ఎడుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని స్వామీ వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అలాగే యువత ఈ మధ్యకాలంలో మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలు అలవాటు పడి తన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు, కేవలం చదువు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో ఉండి ప్రతి ఒక్క యువత ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని ఉన్నతంగా ఎదగాలని పేర్కొన్నారు. అలాగే యువత చదువుతో పాటు ఇతర రంగాలలో రాణిం చాలి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వర్తిస్తూ యువత అభిరుద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, అహర్నిశలు శ్రమిస్తూ అనేక విధాలుగా యువత కోసం యువత అభిరుద్ధి కోసం కృషి చేస్తునారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఎం.పి.అంబికా జి.లక్ష్మీనారాయణని సన్మానించారు.



యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## - ఓటు అడిగే హక్కు టీడీపీకి మాత్రమే ఉంది....ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బలిజ కళ్యాణమండపంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కన్వీనర్ రామన్నచౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. గత పాలకులు కసాపురం దేవాలయాన్ని నిర్లక్ష్యం చేస్తే, నేడు దేవాలయ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంలో గుంతలు పడ్డ ప్రధాన రహదారులను బాగు చేశామన్నారు. కసాపురం బ్రిడ్జి, ధర్మవరం ఫ్లైఓవర్ బ్రిడ్జిలను ఏడాదిలో పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని 12 చెరువులకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన మైనార్టీ కళాశాలను అందుబాటులోకి తెస్తామన్నారు. కోటి సంతకాల పేరుతో వైకాపా నాయకులు నవ్వులు పాలవుతున్నా రని విమర్శించారు. అంతకు ముందు క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీలతో ఆయన ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు తలారి మస్తానప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కె.సి హరికుమార్, మున్సిపల్ కౌన్సెల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు న్యాయ వాది కృష్ణారెడ్డి, నాయకులు పాల మల్లికార్జున, ఫజులు, గుజరి మహమ్మ ద్ఖాజా, ఆటో ఖాజా, మస్తాన్, గుత్తి, పామిడి మండలాల నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాలు ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపి అంబికా, ఎమ్మెల్యే జయరాం

గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా గృహం నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడుయాదవ్‌లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు లక్షల పక్కా గృహాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రారంభించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 9,954 నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ శివారులోని గుంతకల్లు రోడ్డులో ఎన్టీఆర్ నగర్‌లో నూతన గృహాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కేవలం పక్కా గృహానికి 1.80 లక్షల మేరా మాత్రమే నిధులు మంజూరు చేయగా ప్రస్తుత ప్రభుత్వం దానిని 2.50 లక్షలకు పెంచిందన్నారు. గతంలో ఆగిపోయిన గృహ నిర్మాణాలకు సైతం అదనంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా పక్కా గృహం సొంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్య మని వారు స్పష్టం చేశారు. త్వరలో అర్హులైన పేదలను గుర్తించి, వారికి ఇంటి స్థ లా లతో పాటు, పక్కాగృహా లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం వారు మొక్కలు నాటారు. ప్రభుత్వం తరుపు న గృహ యజమానులకు, తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గృహ నిర్మా ణ శాఖ జిల్లా పిడి శైలజ, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, మున్సి పల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపి డిఓ ప్రభాకర్‌నాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఏఈ సూర్యనారాయణ, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



నూతన గృహాలను ప్రారంభిస్తున్న దృశ్యం

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై భారీ ర్యాలీ - కదం తొక్కిన వైసిపి శ్రేణులు

హిందూపురం నవంబర్ 12 ప్రభాతవార్త

టిడిపి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఏపీలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అనగా పార్టీ కార్యాలయం నుంచి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ జరిగింది. స్థానిక ఆ పార్టీ కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించగా పోలీసులు అడ్డుకున్నారు. నడుచుకుంటూ ర్యాలీ చేయాలని స్పష్టం చేయ డంతో పార్టీ కార్యాలయం నుంచి గుర్నాథ్ సర్కిల్ మీదుగా రెవెన్యూ కార్యాలయం చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని చంద్రబాబు డౌన్ డౌన్.. బాలకృష్ణ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో దీపిక మాట్లాడుతూ తమ అధినేత జగన్ హయాంలో ఏపీలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీ కరణ చేసిందని విమర్శించారు. దీనివల్ల పేదలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ వైఎస్ఆర్సీపి చేస్తోందని ఇందులో భాగంగా ఇప్పటికే హిందూ పురంలో 60 వేల మందికి పైగా సంతకాలు చేశారని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర గవర్నర్ ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా తాసిల్దార్ సహా ఎవరూ లేరని సమాధానం రావడంతో ప్రతిసారి ఉద్దేశపూర్వకంగానే ఈ తరహా చేస్తున్నారని దీపిక వేణు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీస్ వేళల్లో తాసిల్దార్ సహా డిప్యూటీ తాసిల్దార్ లేదా ఏ ఇతర అధికారి కూడా కార్యాలయంలో లేకపో వడం ఏంటి అని ప్రశ్నిస్తూ ఇందిరాగాంధీ సర్కిల్ వద్దకు వెళ్లి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సీఐ రాజగోపాల్ నాయుడు అక్కడికి చేరుకొని చర్చించగా తాసిల్దార్ ఇక్కడికి వచ్చి వినతిపత్రం తీసుకొనే దాకా ఆందోళన విరమించమని చెప్పారు. దీంతో సి ఎస్ డి టి హారతి ఇక్కడికి చేరుకుని వినతిపత్రం తీసుకోవడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, సంయుక్త కార్యదర్శి ఫారుక్, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, పార్టీ కన్వీనర్లు రాము, నిస్సార్, రామకృష్ణారెడ్డి, మన్సూర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భారీ ర్యాలీలో దీపిక



రాస్తారోకో దృశ్యం

# పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని భగతసింగ్‌నగర్ వాటర్ ట్యాంక్ పక్కన 12.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎక్స్‌టెన్షన్ రోడ్లు, డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సంజీవనగర్‌లోని సాయిబాబా ఆలయం వద్ద 34 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహం దగ్గర 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. నంద్యాల రోడ్డులోని విశాల్ మార్ట్ వెనక భాగంలో 36 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్‌కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జయనగర్ కాలనీలో 24 లక్షలతో చేపట్టనున్న ఎక్స్‌టెన్షన్ రోడ్లకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవి ష్కరించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదే శం, జనసే న, బిజెపి నాయకు లు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జె.సి

# ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంతవరకు ఉద్యమం ఆగదు..!

## - జగన్ రూ.8,480 కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు - దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానం అమలు కావడంలేదు - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉరవకొండలో భారీ నిరసన ర్యాలీ

ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని నిర్మాణంలోవున్న మెడికల్ కాలేజీలను కూడా పూర్తిచేసి అన్నింటినీ ప్రభు త్వమే నిర్వహించేంతవరకు ఉద్యమం ఆగదని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానం అనేది లేదని, గోవా, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు దీనిపై ఆలోచన చేసినా తీవ్ర ప్రజా వ్యతిరేకతతో ఆ పద ్ధతిపై వెనక్కు తగ్గాయన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా బుధవా రం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక పార్కు అభయాంజినేయ స్వామి ఆలయంవద్ద నుండి మొదలు మండల తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక క్లాక్‌టవర్ కూడలిలో ప్రజలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాలనే పేద విద్యార్థుల కలను సాకారం చేయాలన్న ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి 8,480 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికే వాటిలో దాదాపు 3వేల కోట్ల రూపాయలు విలువైన పనులు జరిగాయన్నారు. ఇందుకోసం నాబార్డు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం రూపంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం నుంచి ఫైనాన్షియల్ టైఅప్స్ జరిగాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెబుతు న్నట్టు కొత్త మెడికల్ కాలేజీలకు నిధులలోటు అన్నది పూర్తిగా అవాస్తవనం అన్నారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా 1,000 కోట్ల రూపాయలు చొప్పున 5 సంవత్సరాలు వ్యయం చేస్తే చాలన్నారు. కానీ ప్రభుత్వం ఆ కోణంలో ఆలో చన చేయకుండా పీపీపీ పేరుతో ప్రైవేటీకరణకు ఏకపక్ష నిర్ణయం తీసుకుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణవల్ల వాటికి అనుబ ంధంగా ఉండే బోధనాసుపత్రుల్లో పేదలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్య సేవలు అందవని, రోగ నిర్ధా రణ, ఇన్‌పేషెంట్, మెడిసిన్స్‌కు చార్జీలు వసూ లు చేస్తారన్నారు. రాష్ట్రం మరో వైపు మెడికల్ సీట్లను కోల్పోతోందని గత ఏడాది 750 ఎంబీబీఎస్ సీట్లు సమకూర్చాల్సి ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత విధానాలతో 700 సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని 2025-26లో 1,750 సీట్లు మొత్తం 2,450 సీట్లను మన విద్యార్థులు కోల్పోతున్నారని వాపోయారు. నిరసన ర్యాలీ అనంతరం రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఎం.నర సింహులు, నారాయణరెడ్డి, దేవిబాయి, ఏఎంసీ మాజీ చైర్మెన్ బోయ సుశీలమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుల లలిత, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ కె.వి. రమణ, సర్పంచులు బి.యోగేంద్రరెడ్డి, మల్లెల జగదీష్, నాయకులు ఎం.అశోక్ కుమార్, సి.పి.వీరన్న, జి.ఎర్రిస్వామిరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, ఎం,బస వరాజు, ఏ.సి.ఎర్రిస్వామి, ఎస్.తిప్పయ్య, కొడికి గోవిందు, హావళిగి భరత్‌రెడ్డి, అమిలినేని అనీల్, బి.రాజేష్, కరూరు వెంకటేష్, బి.ఆసీఫ్, డిష్ సురేష్, కరణం భీమిరెడ్డి, సుంకన్న, సులోచనమ్మ, ఓబుళమ్మ, వెంకటేష్, వన్నూరుసాబ్, ఈశ్వర్‌బాబు, కోలేగుండ్ల శేఖర్, ఆరే రాజశేఖర్, జోగి విజయ్, మారేష్, మహేంద్ర, వేమయ్య, బషీర్, బెలగల్ షమ్ము, మైనుద్దీన్, జోగి భీమ, సాకే పురుషోత్తం, తేజ తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతి రేఖంగా ఉరవకొండలో జరిగిన నిరసన ర్యాలీ



డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డదారిలో పేదల సొమ్మును కాజేశారు - ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవ్ - గృహ నిర్మాణాల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబర్ 12 ప్రభాతవార్త

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటగుళ్లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో పేదవారికి ఇల్లు నిర్మిస్తామన్నారు. మహిళా సంక్షేమానికి పాటుబడినది స్వర్గీయ నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబు నాయుడు అని ఈ విషయం గుర్తుంచు కోవాలని తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేర్లతోనే అందజేస్తున్నామని అన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరిం చాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 2004 2009 మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్ద ఎత్తున ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని ఈ విషయంపై గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథికి ఫిర్యాదు చేశానని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డదారులలో పేదల సొమ్ములు కాజేసారని హౌసింగ్ స్కీమ్‌లో జరిగిన అవగతవకలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మీ కష్టం మీరు మోసపోయిన విధానం నాకు తెలుసు తలుపుల మండలంలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని వాటిపైన కూడా విచారణ చేపడతామన్నారు. పేదోడి పట్టాడు అన్నంలో చేయి పెట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలని సూచించారు. గతంలో పేదల ఇండ్ల నిర్మాణంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని వారికీ తెలియకుండా వారి పేరు మీద బిల్లులు చేసుకుని కాజేశారు అన్నారు. మోసం చేయాలని చూస్తే ప్రజలు తిరగబడండి ఎవరైనా అక్రమాలకు పాల్పడిన ఇబ్బందులకు గురిచేసిన ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిబావుద్దీన్, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహశీల్దార్ మురళీకృష్ణ, హౌసింగ్ అధికారులు,మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గృహ నిర్మాణాల భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత వైఎస్.జగన్‌ది

## - చంద్రబాబు పాలనలో ఒక్క మెడికల్ కళాశాల అయినా తీసుకొచ్చారా..- పిపిపి విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడుతాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అనంతపురం నగరంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహ్మద్ వసీంతోపాటు పార్టీ నేతలు, విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.8వేల కోట్లతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి వైసిపి హయాంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే 7 కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురాగా, మరో 10 కళాశాలలు 30 నుంచి 70 శాతం పనులు చేపట్టారన్నారు.

అయితే రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసిపి హయాంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను చంద్రబాబునాయుడు తన బినామీలకు కట్టబెట్టి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నాలుగు సార్లు ముఖ్య మంత్రి అని చెప్పుకునే చంద్రబాబునాయుడు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలనైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. వైఎస్. జగన్ తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలను పూర్తి అయితే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందడమే కాకుండా పేద విద్యార్థులకు మెడి కల్ సీట్లు అందు బాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిపిపి విధానంలో ఎవరు టెండర్లలో పాల్గొన్నా వైసిపి అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేసి ప్రభుత్వ ఆధీన ంలోకి తీసుకుంటామని స్పష్టంగా చెప్పారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన విరమించుకునే వరకు వైసిపి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభు త్వంపై పెద్ద ఎత్తున పిపిపి విధానానికి వ్యతిరేక విధానాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళ్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# రాప్తాడులో అన్న క్యాంటీన్ పనులు 90శాతం పూర్తి

## - మిగిలిన 10శాతం పనులు త్వరగా పూర్తి చేయాలన్న పరిటాల సునీత - అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే - పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ఉద్దేశమన్న సునీత - రాప్తాడులో నూతన సీసీ రోడ్డు పనుల పరిశీలన

రాప్తాడు, నవంబర్ 12 ప్రభాతవార్త

కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు రాప్తాడు మండల కేంద్రంలో శర వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తయ్యా యన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలించారు. అనంతరం రాప్తాడు పంచాయతీలో 50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల లో భాగంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయా లని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడు తూ .. రాప్తాడు మండల కేంద్రంలో పేదలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నది మొదటి నుంచి అనుకుంటున్నట్లు చెప్పా రు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అన్న క్యాంటీన్ మంజూరు చేశారన్నారు. రూ.61 లక్షలతో ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జులై 4వ తేదీన పనులు ప్రారంభించామని, ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 10 శాతం కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తా మన్నారు. పేదలు ఆకలితో ఉండ కూడదన్న ఉద్దేశంతోనే ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాది మంది వచ్చి వెళుతుం టారని వారికి కూడా ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ఈ క్యాంటీన్లను కూడా మూసివేసారని అందుకే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.



అన్న క్యాంటీన్ పనులను పరిశీ లిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత